
# మాఊరికి ఆహ్వానం

పొట్లపల్లి రామారావు



మీరు రావడం మూలాన మా గ్రామం ధన్యమైంది. అట్లా చూస్తే అడపా దడపా ఎవరో ఒకరు వస్తూనే ఉంటారుట పట్టణవాసులు. కాని ఎప్పుడు తమ పని ముగుస్తుందా ఎప్పుడు పట్టణం చేరుకుంటామా అనే ఆతురత తప్ప, వాళ్ళకు రెండో ధ్యాస ఉండదు. పల్లెటూరుకు రావడమేది వారికి పెద్ద సమస్యగా ఉంటుంది. దానిలో వారి దోషమేమి లేదు. పల్లెటూరు, వారికి నిర్జీవంగా, స్తబ్దంగా ప్రాణరహితంగా కనబడుతుంది. పల్లెటూరిలో వారికి ఏ అందాలు, ఆకర్షణలు కనబడవు. కాని మీ బోటి ఉదార స్వభావులు ఎందరుంటారు? పట్టణవాసుల మొత్తరు, పల్లెవాసుల కుండే ఆశలు, స్వప్నాలు భ్రాంతులు ఏమిటో తెలుసుకోవడానికి కుతూహలం ఉన్నవాళ్ళు?


మీకీ ఊహ ఎందుకు పుట్టిందో ఏమిటో గాని, నిజంగా ఇది మా అదృష్ట విశేషం! లేకపోతే, రోడ్డు, రైలు, పట్టణంలో ఉండే తదితర సౌకర్యాలు ఏమీలేని... ఒక విధంగా అజ్ఞాత దేశాలని చెప్పదగు గ్రామాల మీద మీ దృష్టి పడట మేమిటి? పల్లెటూళ్ళు మీదృష్టికి వచ్చినందుకు, అదికార్ల రూపంలో తొట్టతొలిసారి మా గ్రామంపైన ప్రసరించినందుకు, మా కెంతో ఆనందంగా ఉంది. ఏదో మమత కొద్దీ మా గ్రామం అనుకోవడం తప్ప, దేశంలోని లక్షలాది గ్రామాలకు, మా గ్రామానికి అట్టే తేడాలేదు. మా గ్రామం యొక్క అంతరంగాన్ని, మీరు అంటగలిగితే, దేశంలోని లక్షలాది గ్రామాల

అంతరంగాన్ని అంటగలిగినట్టే. అంతరంగాన్ని అంటగలిగిన వారికి, అర్థంకానిదంటూ ఏమీ ఉండదు. సృష్టిసకల రహస్యాలను విప్పి ముందు పెడుతుంది.

అయితే వినమ్ర భావంతో యిక్కడ ఒక హెచ్చరిక చేయక తప్పదు. నానా విధభోగాలకు ఆలవాలమైన పట్టణాల్లో పుట్టిపెరిగిన మీకు ఉప్పు ఉంటే పప్పు దొరకని పల్లెటూరిలో అతిథి మర్యాద ఏవిధంగా నెరపగలం?

నిండు హృదయంతో వచ్చిన మీకూ మాలోటుపాట్లు అంత లెక్కలోకి రాకపోవచ్చు. కాని స్వీయ కర్తవ్యాన్ని ఎరిగిన మాకు మా లోటుపాట్లు కంటకాల మోస్తరు బాధించక తప్పదు. అయితే పల్లెటూరు అంటే ఎడారి మాత్రం కాదని మీకు తెలుసు. పల్లెటూరిలో కొన్ని ప్రత్యేకతలున్నాయి. నిర్మల వాయువు. శుభ్రజలం, వెచ్చని కాంతి, చెట్లు పూవులు... పట్టణంలో ఇవన్నీ ఉండవని కాదు. కాని అంతస్థులపై అంతస్థులు... జనసమ్మర్దం కోలాహలం సందడి. ఇవన్నీ ప్రకృతి దర్శనానికి ప్రతిబంధకాలుగా ఉంటాయి. పల్లెటూరిలో ముఖాముఖిగా దర్శనమౌతుంది ప్రకృతి. ఆకాశం, మబ్బులు, చెట్లు, పూవులతో పాటు పల్లెటూరి అమాయకత్వం ఉండనే ఉంది - మా లోటుపాట్లు కప్పిపుచ్చడానికి.

ఇప్పుడు మనం ఊరి పొలిమెరలో కాలు పెట్టినాము. తల్లి అంకభాగంపై కాలుమోపే పిల్లవాడికి కలిగే ఆనందం మోస్తరు! ఊరు పొలిమేరలో కాలు పెట్టగానే, ఒక కొత్త ఆనందం ఉబికి వస్తుంది, మనిషికి. ఆకలి, నిద్ర, దిగులు, విచారం ఇలాంటి వన్నీ హరించుకు పోతాయి. ఒక నూతన శక్తి శరీరం నిండా పరువులు పెడుతుంది, ఒక కొత్త జన్మ ఎత్తినట్టు. అమృత స్వరూపుడుగా మారిపోతాడు మనిషి. తరతరాల ప్రేమానుబంధం జాగృతమై మనిషిని ఆనందంతో ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. చెట్టు, పుట్ట, పంపు, మిట్ట, దారిన ఎదురయ్యే ప్రతిసాధారణ వస్తువూ ఆత్మీయంగా కనబడుతుంది. ఒక కొత్త లోకంలో ప్రవేశించినట్టుగా ఉంటుంది. అసలు మనిషి తత్వమే మారిపోయింది.



అదిగో చూడండి! ఆవంపులో నుండి ప్రవహిస్తున్నది మా ఊరి వాగు. వానాకాలంలో తనంత సంపన్నశాలి లేనట్టు. పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తుంది. ఎండాకాలంలో తనలేమికి తానే సిగ్గిల్లుతున్నట్టు! ఎక్కడో ఇసుక అడుగున అదృశ్యమౌతుంది. అయినా ఇది మా గ్రామం జీవనాడి.దీని అమృతజలాలు మా పొలాల ఆర్ద్రం చేసి బంగారు పంటలు పండిస్తాయి. మా గ్రామ స్త్రీలు తోడుకుని వచ్చే, చెలమ నీరు, మా దాహం చల్లపరుస్తాయి.

నిత్యము, పొలము పనులతోఅలసిన మేము, దీనిప్రవాహంలో మునకలాడి నవజీవనాన్ని పొందుతామూ. నిత్యజీవితంతో ముఖం మొత్తిన మేము అప్పుడప్పుడు దీని ఇరు ప్రక్కల వ్యాపించిన ప్రశాంత తరచ్ఛాయల వంటలు చేసుకుని నవోత్సాహాన్ని పొందుతాము. ఇది మా పిల్లల క్రీడాస్థలము. ఇది మా పెద్దల విశ్రాంతి స్థలము. ఇది మా ఊరికి వచ్చే అతిథులను మందహాస వదనంతో ఎదుర్కొని మంచినీరు అందిస్తుంది. తిరిగి పోయేవారికి చల్లని గాడ్పుతో వీడ్కోలు చెబుతుంది.

అయినా మేం కృతఘ్నులం! నానా విధ కల్మషమంతా దీనిలో క్రుమ్మరిస్తూ ఉంటాము. ఇది మా పాపాలన్నీ దిగద్రాలి, మందహాస వీచికల్లు వెదజల్లుతూ, ముందుకు పరువులు పెడుతూ ఉంటుంది. కలిమిలో ఒకటేకాదు. లేమిలో కూడా మరువదు మమ్మల్ని అడుగంటి యింకి కూడా, కొద్దిగా యిసుక తోడడమే తడవు! మా బాధ ఏమిటో కనుక్కోవడానికా అన్నట్టు పైపైకి ఉబికి వస్తుంది. ఈ త్యాగజీవి, క్షమామూర్తి ఋణాన్ని ఏ విధంగా తీర్చుకోగలమో మాకు తెలియదు.

గ్రామంలో దయాశీలుని, త్యాగ సంపన్నుని పేరు చెప్పాలంటే, మర్రిచెట్టు పేరు మొదలు చెప్పవలసి వస్తుంది. వాగు అంటే నీరు ప్రవహించె ప్రదేశము కానట్టే, మర్రి అంటే ఒక చెట్టు కాదు మా దృష్టిలో. మా గ్రామముతో పూర్వానుబంధమున్న ఎవరో

మహోత్ముడు. మర్రి చెట్టుగా వెలిసాడని మేం భావిస్తుంటాము. మా గ్రామము మీదుగా ఎంతో మంది బాటసారులు వచ్చి పోతూ ఉంటారు. ఎవరి పనుల్లో వాళ్ళము మునిగి, వాళ్ళమంచి చెడ్డలు వివరమూ పట్టించుకోము. పాపలు ఈ మర్రి వచ్చిపోయే వారిని ప్రియబాంధవుని, మోస్తరు, యింత నీడనిచ్చి, వాళ్ళ బడలిక తొలగించి, వాళ్ళు ముందుకు సాగడానికి నూతనోత్సాహాన్ని ప్రసాదిస్తూ ఉంటుంది. సజ్జనుని పేరుతో ఆ వంశాన్ని జ్ఞాపకం చేసుకున్నట్టు మా ఊరును ఈ మర్రితో జ్ఞాపకం చేసుకుంటూ ఉంటారు. ఎండవేళ మా గ్రామ పశువులన్నీ మర్రి శీతల చ్ఛాయల అర్ధనిమీలిత నేత్రాలతో, నెమర్లు వేస్తూ, ఏదో స్వర్గ సుఖాన్ని అనుభవిస్తూ ఉన్నట్టు పడుకొని ఉంటాయి. ఇక పక్షులకైతే ఇది మాతృగృహం. పగడాలలా పండిన పండ్లను తియ్యగా అరగిస్తు, పెద్ద పెండ్లి యిల్లువోలె. ఆనందంలో మునిగితేలుతుంటాయి. అసలు గ్రామం పక్కనుండి వాగు పారడమే అరుదు. ఆ వాగు పక్కన నలుగడల వ్యాపించిన పెద్దమర్రి ఉండడం మరీ అరుదు. ఈ రెండూ మా గ్రామానికి సమకూరడం మా అదృష్ట విశేషం.

ఇప్పుడు మనం ఊరు సమీపించాం. అదిగో పచ్చని చెట్లగుంపుగా కనిపిస్తున్నది. అదే మా గ్రామం. నా పుట్టుక నాకు తెలుసు మా తండ్రి పుట్టుక తెలుసు. మా తాత పుట్టుక తెలుసు. మా గ్రామం ఎప్పుడు పుట్టిందో తెలియదు. అంటే మా గ్రామం, ఏ ఏక శిలాయుగం నాటిదో, అని దానికి ఒక చారిత్రిక ప్రాధ్యాన్నయుత ఆపాదించడం నా ఉద్దేశ్యం కాదు. మా గ్రామానికి చరిత్ర లేదని చెప్పడమే నా ఉద్దేశం. వ్యవసాయమె ముఖ్యవృత్తిగా కలరైతులు, వృత్తి పనుల వాళ్ళు, ఏనాడో ఈ ప్రదేశాన కలుసుకోవడంతో ఈ గ్రామం పుట్టి యుండవచ్చు. ఇట్లా అని మనం ఊహించుకోవలసిందే. చరిత్ర కాలు వేయడానికి సంశయపడే చోటు. ఊహాయే ముందడుగు వేస్తుంది.


> ఈ చెరువు మా వూరికి వచ్చే అతిధులను మందహాస వదనంతో ఎదుర్కొని మంచినీరు అందిస్తుంది. తిరిగిపోయే వారికి చల్లని గాద్పుతో వీడ్కోలు చెపుతుంది. అయినా మేం కృతఘ్నులం నానావిధ కల్మషమంతా దీనిలో క్రుమ్మరిస్తుంటాం. అది మా ప్రత్యేకత ......

గ్రామం జీవితంలో కరణం ఎప్పుడు ప్రవేశించాడో కాని, అదిగో ఊరుమధ్య ఎత్తుగా కనిపించే మట్టి బంగళా! మా ఊరు కరణానిది! మా కరణం తాత కట్టించాడు ఆ బంగళా. అది వరకు ముందు ఊరివాళ్ళతో తానొకడుగా, మామూలు గడ్డి ఇంటిలో ఉంటూ ఉండేవాడు. కాని ఎట్లా వచ్చిందో, ఎందుకో ఏమిటో కాని, అతనికి బంగళా కట్టించాలనే కోరిక వచ్చింది. వూరి గుడిసె తప్ప మరొక ఇల్లు ఊహించి ఎరగని గ్రామ వాసులకు కరణం కోరిక వింతగా తోచింది.

కాని కరణం మాటకు ఎదురు చెప్పేవారు ఎవరు? కరణం బంగళా కట్టిన వెనక, గుడిసెలకు తమ మీది విశ్వాసం లేచి పోయింది. బంగళా ఎత్తుగా ఉండటమేకాక, దాని దృష్టి అదొక విధంగా ఉంది. ఎప్పుడు తమ మీద నిఘాపెడుతున్నట్టు, తమ ప్రతి కదలికను సందేహిస్తూ ఉన్నట్టు. తమకన్న ప్రత్యేకమైనట్టు ఉండేది దాని వైఖరి. క్రమక్రమంగా బంగళా గుడిసెల మధ్య అఖాతం పెరుగుతూ పోయింది. ఆ దూరాన్ని తొలగించడానికా అన్నట్టు, మధ్య పెంకుటిల్లు వచ్చింది. కాని దానికి గూడా స్వార్ధ రక్షణమె ముఖ్యమని త్వరలో తేలిపోయింది. గుడిసెలు ఏమి చేస్తాయి? అడవిలో వుండే వాళ్ళు మృగాల భయానకి అలవాటు పడ్డట్టు గుడిసెలు బంగళా భయానకి అలవాటు పడినాయి.

అందుకే బంగళా తలఎత్తుకుని, దర్పంగా చూస్తున్నట్టు గుడిసెలు భయంతో తమలో తాము ముడుచుకున్నట్టు, పెంకుటిండ్లు ఎటూ కాకుండా మధ్యస్థలంగా ఉన్నట్టు కనబడతాయి.

ఇళ్ళ విషయం ఇంతటితో వదిలి, వీధులసంగతి చూద్దాము. గ్రామాల్లో వీధుల గూర్చి అంత శ్రద్ధ తీసుకోరు. ఎవరికి తోచినట్టు వారు ఇళ్ళుకట్టి, వీధులు వంకరటింకరగా యిరుకుగా తయారు చేస్తారు. అంతటితో పోదు. అవకాశం చిక్కినప్పుడు ఆ ఇరుకు ప్రదేశంలో నుంచి, కాస్తో, కూస్తో తమ ఆవరణలో చేర్చుకోవడానికి ప్రయత్నము చేస్తారు. కొంత భాగము. తిన్నెలు కడతారు. కసువు కుప్పలు పోస్తారు. ఈ అలవాట్లు చాలా లోతుకు పాయినాయి. వీటిని పెకిలించడము బ్రహ్మ ప్రళయము ఔతుంది! ఎవరికి వారు





పిసినారి

"అబ్బాయి పావలాకాసు మింగేసాడండీ... కంగారుగా చెప్పింది భార్య.

"ఏ పావలా... డ్రాయరుమీద నత్తుపావలాయా... జేబులో మంచి పావలాయా...?" పిసినారి భర్త అంతకన్నా కంగారుగా అడిగాడు.

-పచ్చిగోళ్ళ సుధ



"మీ అమ్మాయికి వంట చెయ్యటం వచ్చా?"

"రాదండీ"

"ఆడపిల్లకి వంట చెయ్యడం రాకపోతే ఎలాండీ?"

"అందుకే కదండీ! మీ అబ్బాయి పెళ్ళిళ్లో వంటపని చేస్తాడని తెలిసే ఈ సంబంధానికి ఒప్పుకున్నాం"

"......?"

-చంపాక ప్రకాష్, విజయవాడ

తమ ఆవరణమే సర్వస్వ మనుకోవడం ఈ అనర్థానికి కారణం.

ఇళ్ళు, వాకిళ్ళ తర్వాత వచ్చేవి చెట్టు, గ్రామదారిద్ర్యాన్ని శుష్కతను, మరుగు పరచేవి చెట్లు, చెట్ల మూలంగానె ఆ మాత్రం కనబడతాయి గ్రామాలు చెట్లులేని గ్రామాన్ని ఊహించుకోవడమే కష్టం. మాటల సందర్భంలో మనము ఊరిలో ప్రవేశించాము.

ఎంతదూరం తిరిగినా, మిమ్మల్ని వదలమన్నట్లు, అదిగో ఆ పక్కన కనిపించే గడ్డి గుడిసెలు... అది మావూరి హరిజనవాడ ఊరు, గూడెం సాంఘికంగా వేరు వేరుగా కనిపించినా, హరిజన గూడానికి గ్రామంలోని అధిక సంఖ్యాకులైన కింది తరగతులకు ఆర్థికంగా అట్టే తేడా ఉండదు. అవే ఇరుకు మురికి గొందులు. అవే మట్టి గోడలు. అవే గడ్డి గుడిసెలు అదే ఆకలి. అదే దీనావస్థ. స్వర్గుల హరిజనుల ఒక చోట చేరిస్తే, ఎవరెవరో తెలుసుకోవడం కష్టం! ఉదయము నుండి సాయంత్రం వరకు తిండికోసమే అన్వేషణ. తిండికోసరము ఆలోచన. తిండికోసరము శ్రమ. యిదే వాళ్ళ జీవితము. ఏనాడు పుట్టిందో ఎందుకు పుట్టిందో? అస్పృశ్యత! చాలా అర్థరహితంగా తోస్తుంది. ఎవరింట శుభకార్యం జరిగినా "డప్పులు పిలవండి" అంటారు. ఎవరు చనిపోయినా "కాడు తయారు చెయ్యండి" – అంటారు. జీతగాళ్ళు, కూలీలు, ఒకటేమిటి! అంతా వాళ్ళే, పుట్టింది మొదలు గిట్టేవరకు ఈ రెండు వర్గాలు కలిసి పని చేస్తాయి.

అదిగో ఊరిబయట దర్శనమిస్తున్న ఆ ముసలి. మా ఊరి ఎంపాడు దొర తర్వాత దొరతనముంటాడు కాదు. కాని ఆ దర్పము బయటికి కనబడనివ్వడు. దూరం నుంచే మనుషుల గుర్తుపడతాడు. అధికారులు, చదువుకున్నవారు ఏతే నాలుగు అడుగులు ఎదురుగా వచ్చి, వినయంగా తలవంచుతాడు. ముందు ముందు పరిగెత్తి, చావడి ముందు మంచం వాల్చుతాడు. ఆకాశము నుండి ఇష్టదేవతలు దిగివచ్చి నట్టు ఎట్టివాడివి కూతలు వేస్తాడు. మీ వర్తమానం ఊరంతా తెలిసే విధంగా హడావుడి చేస్తాడు. గ్రామానికి సంబంధించిన పెద్దలైతే ఊరిలోని వర్తమానం నెమ్మదిగా చెబుతూ వెనువెంట అనుసరిస్తాడు. పొరుగు గ్రామానికి చెందిన వారైతే, ఊరి బయట వరకు సాగనంపుతాడు. ఇక ఎవరైనా మధ్య రకం వాళ్ళయితే, ఏదో వరుసతో పిలిచి బాంధవ్యం కలుపు కుంటాడు. ఇక సాధారణ జనం అయితే. "అట్లా నిలువబడు" అని గద్దిస్తాడు. "ఎవడైనా సరే చావడి దగ్గిర నిలువబడి పోవాలి" – అని హెచ్చరిక చేస్తాడు. వాళ్ళు "అయ్యా!" అని తలవూపుకుంటూ తెల్లముఖంతో పోతారు. బయటికి ఎంత కరుకుగా ప్రవర్తించినా, ఇంటిలో కాలు పెట్టగానే, మేక పిల్ల ఐపోతాడు. ముసలివాడు సహజంగా సౌమ్యుడు. కాని పుట్టుకనుండి దొరల కింద ఉండడం మూలాన, వాళ్ళ కరుకుదనం, తీవ్రత, అలవాటయినాయి.

వాడు ఎన్నడూ ఊరుదాటి ఎరగడు. చుట్టాలు స్నేహితులు వంటి బాంధవ్యాలు వాడిని బాధించవు. వాడి ఉద్యోగం అలాటిది! ఏ నిముషాన ఎవరు పిలుస్తారో... అని అనుమానం చావడి దగ్గర కనిపెట్టుకుని ఉండవలసి వస్తుంది. లేకపోతే వాడి ఖర్మ వాడు అనుభ వించవలసి ఉంటుంది. సముద్రం లోతు తెలుసుకోవడం ఎంత కష్టమో... వాడి వయసు తెలుసుకోవడం అంత కష్టము. ఎప్పుడు చూచినా అదేవాలిన నడుము. అదే బోసినోరు. అవే గుబురు మీసాలు. అదే దర్పపూరితమైన గొంతుక. కాలం వాడిముందు హతాస్మి అన్నట్టు ఉంటాడు.



# పెళ్ళి పల్లకి

'మేరేజెస్ ఆర్ మేడిన్ హెవెన్' అన్నమాట పాతబడిపోయింది. ప్రస్తుతం ఎక్కడ చూసినా పెళ్ళి - (అది అబ్బాయికి కావచ్చు - అమ్మాయికి కావచ్చు) ఒక పెద్దసమస్య అయికూర్చుంది. తమ కుమార్తెలకు సరియైన సంబంధం చూసుకోవడంలో ఆడపిల్లల తల్లిదండ్రులు, తమ కుమారుడికి తగిన జోడీని ఎంచుకోవడంలో మగపిల్లల తల్లిదండ్రులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని దృష్టిలో వుంచుకొని, ఈ విషయంలో పాఠకులకు ఉపయోగపడే సేవగా 'పెళ్ళి పల్లకి' అన్న శీర్షికను ప్రారంభించ సంకల్పించింది పల్లకి. కేవలం 35 రూపాయలు నామమాత్రపు రుసుముతో ఈ శీర్షికలో మీరు ఇచ్చే ప్రకటన అశేషాంధ్ర పాఠకలోకానికి అందుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తూ —

మీ ఎడిటర్

''నీకు ఎన్ని యేళ్ళు తాతా?'' అని ఎవరైనా ప్రశ్నిస్తే

''నేనేమి ముసలివాడినా?'' అంటాడు.

''కాదు ఎన్ని యేళ్ళు?''

''మహబూబాలీ కాలంలో యింత వాడిని...''

''నీకు తెలుసా రాజు''

''అప్పుడు ఈ వూర్లు ఎక్కడివి? ఈ జనం ఎక్కడిది? రాజు షికారు బయవెల్లినప్పుడు చూసే వాళ్ళం''

మా ఎలవాణ్ణి కదిలిస్తే ఎప్పటివో సంగతులు ఏ కరువు పెడతాడు. అవి వినడానికి చాలా ఓపిక కావాలి! ప్రస్తుతానికి మరో వైపు వెళదాం

అదిగో పిల్లల అరుపులతో, పంతులు హెచ్చరికలతో ప్రతిధ్వనిస్తున్న ఆ వూరి గుడిసే మా ఊరి బడి! పిల్లల దిక్కు వీపుపెట్టి, చాప అల్లుతూ మధ్య పిల్లల్ని హెచ్చరిస్తూ ఉన్న జీమూతవర్గుడేమా బడి పంతులు. నిముషానికి ఒక తడవ నశ్యంవేయుంది బహుముఖాల పని చేసే అతిన మనసు హుషారుగా ఉండదు. చాప అల్లుతూనే ఉంటాడు. ఈ కాగితం చూడు పంతులు అని వచ్చిన వాళ్ళను ఆ కాగితమేదో చూచి పంపుతుంటాడు. ఎన్నో విషయాల్లో ప్రవేశముంది. మా పంతులకు ప్రశ్నలు చెబుతాడు. జాతకాలు రాస్తాడు. ముహూర్తాలు పెడతాడు. ఇళ్ళకు ముగ్గుపోస్తాడు. రోగులకు మందులిస్తాడు. ఎడతెగని ఈ కార్యకలాపాల మూలాన సాధారణంగా పిల్లల చదువు కుంటుపడుతూ ఉంటుంది. కాని ఊరి వాళ్ళ దృష్టిలో ఎప్పుడో ఫలితాల నిచ్చే చదువుకన్నా, తాత్కాలిక అవసరాలే ప్రాముఖ్యత వహిస్తాయి. అది ఎంత వరకు పోయిందంటే, అది సర్కారి బడి వచ్చినపుడు... కరణాన్ని ఆశ్రయించి వీధిబడిగా ఉన్నదానిని సర్కారి బడి చేయించుకున్నాడు. ప్రతిరోజు తెల్లవారు జామున అక్షయపాత్ర తీసుకుని అట్లా పది ఇళ్ళు తిరిగి, జాముపొద్దుకు బడికి చేరుకుంటాడు కాని ఆ మరు నిమిసమే ఎవరో ఒకరు అతని విధికి అంతరాయం కలిగిస్తారు.

ఒకసారి విద్యాశాఖాధికారి ఒకడు తనుఫలానా తేది బడి తనక్కీ కోసరం రాబోతున్నానని తెలిపి సరిగా అదే రోజు బడికి వచ్చాడు. ఊరి బయట పంతులు తన కొరకు కాచుక కూర్చుంటాడని భ్రాంతి పడ్డ విద్యాశాఖాధికారికి పెద్ద నిరాశ ఎదురైంది. పంతులు బడిలో లేడు. పంతులు జాడలో పిల్లలు అటు ఇటు పరుగు లెత్తారు. ఒక పది నిముషాలు తర్వాత పంతులు, వెనకనే పిల్లలు బడిలో ప్రవేశించారు.

''నేను బడికి ఈ రోజు రాబోతున్నాన న్నీ సంగతి నీకు తెలియదా?''

''అయ్యా తెలుసు''

''బడిలో ఎందుకు హాజరు లేవు?''

''ఒక బాలెంతరాలు అపాయస్థితిలో వున్నదని యింటి వాళ్ళు ఏడ్పులతో ప్రాధేయపడడం వల్ల... వెంబడే వద్దామని పోయున!''

''నీకు జాతకాలు, ముహూర్తాలు, రోగాలు, మందులు, ఇదే చదువు అని విన్నాను - నీవు ఉద్యోగానికి అనర్హుడివి''

పంతులు భిన్నుడై యింటిలోకి పోయి దఫ్తరము, అక్షయపాత్ర రెండు తెచ్చి అధికారి ముందు పెట్టాడు.

''ఇవి ఏమిటి?'' - అన్నాడు అధికారి.

''ఇది మీది'' - దఫ్తరము ముందు పెడుతూ

''అది ఏమిటి?''

''ఇది నాది'' - అన్నాడు అక్షయ పాత్ర చేత పూనుతూ.

''హూ'' అని హూంకరించాడు అధికారి. పంతులును ఉద్యోగమునుండి తొలగించడం అంత తేలిక అయింది కాదని అతనికి తెలిసి పోయింది... ఏవో కొన్ని హితవాక్యాలు పలికి వచ్చిన దారి అనుసరించాడు అధికారి.

మా పంతులు బహు కుంటుంబీకుడు. ఉద్యోగం, భిక్షాటన రెండు కూడా అతని అవసరాలకు సరిపోవు. కాని మనిషి ఎన్నిచిక్కులున్నా ప్రశాంతంగా ఉంటాడు. ''ఏమిటి పంతులు ఏట్లాగడుస్తున్నది'' అంటే ''మీదయ'' అంటాడు. మా పంతులుకు ఇవాళ రేపటి బడు ల మీద విశ్వాసం లేదు. ''ఏమి చదవులివి? ఇల్లు గుల్లచేసేవి'' - ఏదో వ్యవహారపూర్తి విద్యనేరిస్తే చాలు'' - అని అతని మతం - తన తగ్గ పిల్లలక్కూడా ఆ రూపంగానే తయారు చేస్తారు. పంతులు గూర్చి




అంతేకదా?

ఎస్సై: మీ పర్స్ ఎవడో కొట్టేసాడని కంప్లైంట్ ఇచ్చారుగా. ఇదిగో దొరికింది.

గుర్నాధం: ఇందులో డబ్బులుండాలి. లేవేంటబ్బార్?

ఎస్సై: మరి నువ్వు పర్స్ మాత్రమే పోయిందని కంప్లైంట్ ఇచ్చావుగా.


-చలపాక ప్రకాష్, విజయవాడ



చెప్పారంటే భారతమౌతుంది. ప్రస్తుతానికి క్లుప్తంగా ముగించి ముందుకు పోదాము.

ఇదిగో ఇప్పుడు మనము కరణం బంగళాముందుకు వచ్చాం. మా ఊరు దొర, కరణం, పటేలు... అన్నిపదవులు ఈయనకే కాని, ఆ పదవులన్ని నామ మాత్రములే పూర్వవైభవానికి చిహ్నంగా మట్టి బంగళా ఒకటి మిగిలి ఉంది. అదికూడా పట్టణములో ఒక మార్వాడికి తాకట్టు పడి ఉంది. వాడు ఏన్నోసార్లు వేలం వేయించడానికి ప్రయత్నించాడు. కాని ఊరి వాళ్ళలో... ఏ ఒక్కడు ముందుకు రాక పోవడంతో విసిగి కరణానికే వదిలివేసాడు. "ఈ మట్టి చాలా గట్టిదో" అప్పుడప్పుడు కరణం తన బంగళా గూర్చి హాస్యధోరణిలో రైతులతో అంటూ ఉంటాడు. కాని, దంతకన్నా గట్టివాడు కరణం. మా కరణం యింటిలో ఆ పూటకు ఉండవు. కాని ఊరిలో జరుగుతు ఉండే మామూలు తగాదల్ని పెత్తనం వహించి తన అవసరాలు వెళ్ళదీసుకుంటూ ఉంటాడు. ఊరిలో లభించే ప్రతి స్వల్ప అవకాశాన్ని వృధాగా పోనివ్వడు. ఊరిలోని సర్వే నెంబర్లు, కాల్వలు, రహదారులు అతని అరచేయి రేఖల మోస్తరు పూర్తిగా పరిచయం. ఈ విజ్ఞానం నితయ జీవితం గడపటానికి ఎంతో తోడ్పడుతుంది. నీ భూమి పక్కనెంబరులో కలిసిందని, బళ్ళబాట పక్క భూమిలో నుంచి పుట్టిస్తానని... పొరంబోకు పట్టా చేయిస్తానని... యిట్లా ఆశలు కల్పించి ఆవేళకు అవసరపూర్తి సంపదించుకుంటాడు. కాని కలిగిన రోజుల్లో దుబార ఖర్చులకు అలవాటు పడ్డ ఆ కుటుంబానికి ఆ సంపాదన ఎండి బీటలు వారిన భూమి మీద వానజల్లు పడ్డట్టుగా ఉంటుంది. యిక అవసరాలు ఒత్తిడి తట్టుకోలేక, రోజు ఏదో ఉపాయం పన్న వలసి వస్తుంది. ఊరి భోగట్టా అందించి కొందరు నమ్మిన బంట్లు ఉన్నారు మా కరణానికి. వాళ్ళు ఎవడి యింట ధాన్యం ఉన్నది ఎవడి చేతికి డబ్బులు వచ్చినవి, ఏ విధంగా అభించేవి - ఈ సమాచారమంతా అందిస్తూ ఉంటారు. యిక చేబదులో, రుణమో, ఇంటికి బంధువులు వచ్చినారని కొందరో ఏదో రూపంగా వాడిని కరిగించి, తన అవసరాలు వెళ్ళదీసుకుంటూ ఉంటాడు. అవసరం పట్ల, తల తాకట్టు పెట్టడానికి కూడా వేసుతీయుడు. [illegible] మరు నిముషం ఆ విషయమే అతనికి స్మృతి ఉండదు.

తలవెంట్రుకలన్ని బాకీలున్నాయి మా పంతులుకు. రోజు ఎవరో ఒకరు వచ్చి పోతుంటారు, బాకీ నిమిత్తం. కాని మా పంతులు నిబ్బరం శ్లాఘా పాత్రమైంది. రుణదాలకు డబ్బు గూర్చి అడిగే అవకాశమివ్వడు. ఎవరో ఆప్త బంధువులు వచ్చినట్టు కాఫీ, ఫలహారాలతో గొప్ప మర్యాద చేస్తాడు. ఎవరైనా అడగడానికి సాహసించినా, తెల్లవారే పంపిస్తానని ధైర్యంగా అంటాడు. వాడికి ఇదంతా వట్టి అబద్దమని తెలుసు. కాని నమ్ముతాడు. ఆయన మాట పద్దతి ఆ విధంగా ఉంటుంది. కరణం పుట్టు పూర్వోత్తరాలు ఎరిగినవారు కూడా కొందరు గోతిలో పడ్డారు. మా కరణంలో విశేషమేమిటంటే ఎదుటివారిని



"ఏమిటా! నువ్వు ఈ వయస్సులో రెండో పెళ్ళి చేస్కోవాలను కుంటున్నావట ఎందుకు?"

"మరి నా కూతురి పెళ్ళి చెయ్యాలిరా"

-చలపాక ప్రకాష్, విజయవాడ

రంజింప జేసే విధంగా మాట్లాడడం.

ఒకసారి మరి తమాషా చేశాడు. ఎట్లావలలో వేసుకున్నాడో, వేసుకున్నాడు. ఓ పట్టణం సాహుకారును ఒకరోజు వెంట తీసుకుని వచ్చి, "ఈ పొలమంతా మనదే" అని చెరువులో కరణందో ఒక యకరం పొలం లేకపోలేదు. పంటలమీద ధాన్యం కొలిచే విధంగా తక్షణం అతనికి కోరిన రుణం దొరికింది. కాని కల్లాల తరుణంలో వచ్చి చూచే వరకు సర్వం శూన్యంగా ఉంది. ఊరి రైతులు ఎవరి ఎకరం వాడు కోసుకొని గడ్డిపోచ లేకుండా తీసుకుపోయారు. యిక ఆ సాహుకారు పట్ల, మనోవేదన, ఇంతంతా కాదు. సాహుకారు ఆ విషవలయంలో నుండి బయటపడటానికి చాలా కాలం పట్టింది. ఆయన అప్పు ఈనాటికీ కొంత అట్లాగే ఉంది.

పైకి అమాయకుడిగా కనబడతాడు గానీ, కరణం కరణం అంతటివాడు మా వూరు షావుకారు కూడా. ఏదో తన వ్యవహారం తను తప్ప ఇతరుల వ్యవహారంలో అట్టే జోక్యం చేసుకోడు. అందరి కష్టసుఖాలతో సంబంధమున్న వాడుగా కనబడతాడు. కానితామరాకు మీద నీటిబొట్టు చందంగా ఉంటాడు. జీవితం సుఖ ప్రదంగా గడవాలంటె ఎవరితో విభేతం కనబడకుండా వ్యవహరించడమే ఉత్తమ మార్గమంటాడు.

"ఏమి నాగయ్య, ఈ ఏడు కాలం పొయ్యేట్టు ఉన్నది" అనంటామనుకోండి "అవును పొయేట్టు ఉన్నది". అని అంటాడు "నిరుటికి ఈయేటికి కొద్దిగా నయమే" అనంటే "కొద్దిగా నయమే" - అనంటాడు. ఆయన ధోరణే ఈ విధంగా ఉంటుంది. ఐతే అతనికి స్వంత అభిప్రాయాలు లేవని కాదు. భూమిలోని ప్రతి వస్తువు గూర్చి అతనికి నిశ్చితాభిప్రాయాలు ఉన్నాయి. కానీ సాధారణంగా వినబడవు. కరణం అంటే ఎంతో భయభక్తులు కనబరుస్తాడు. కానిలోపల అంతటి కాలాంతకుడు లేడని తన దగ్గరి ఆసామీలతో అంటూ ఉంటాడు. బడి పంతులును "ఇందుకలడందు లేడని" సంభోదిస్తూ ఉంటాడు. ఎలవాడి గూర్చి "శరీరమంటే నీదేరా" అని ప్రశంసా వాక్యాలు విసురుతుంటాడు. ఇంటి చాకలి దానిని "గుగ్గిలమ్మా" అని సంభోదిస్తూ ఉంటాడు. అది నోరు విప్పితే యింటి పెంకులు ఎగిరిపోతాయి. ఆసామీలు, రుణాలు, యివే మా షావుకారుకు ఆసక్తికనమైన విషయాలు. మా షావుకారు దగ్గర ఋణము తీసుకోవడమూ, రుణము తీసుకున్నట్టుగా ఉండదు. ఒక కొత్త చుట్టరికం కలిసినట్టుగా ఉంటుంది. ఆ చుట్టరికం షాహుకారి నిశిత పరీక్షకు నిలిచిన వారికి లభిస్తుంది. కొన్ని కుటుంబాలకు అనాది నుండి షావుకారు వంశస్థులే పెట్టుబడి దారులు. వాళ్ళ ఇళ్ళల్లో షాహుకారు కేవలం రుణదాతకాదు. గురుడు, దైవమూ!! ఇళ్ళలో చుట్టాన్ని మంరోపూట ఉండమనటానికి "షాహుకారు ఏమంటాడో" - అని ఆలోచింపవలసి వస్తుంది.

మా ఊరి సంగతులు యింకా చాలా ఉన్నాయి. కాని ప్రస్తుతానికి ఇక్కడ ఆపుతాము.